- అమెరికాలో మరో భారతీయుడి హత్య
- పాక్‌లో అతిపెద్ద పక్షంగా నవాజ్ షరీఫ్ పార్టీ
- ఆపరేషన్ థియేటర్‌లో ప్రీ వెడ్డింగ్ ఫొటోషూట్
- కూటమికి దెబ్బ.. పంజాబ్‌లో ఆప్ ఒంటరిపోరే
- పెంపుడు జంతువులకూ బీమా సౌకర్యం

..లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA




పులి నకనక.. ఎరగా జింక

కాగజ్‌నగర్ కారిడార్‌లో పులులకు ఆహారంగా జింకలు

అటవీశాఖ నిర్ణయం

> 10


ఆదివారం SUNDAY 11.2.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 14+4+ 32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 14+4+ 32 Pages SUNDAY supplement | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 247 ‖ వెల (Price) రూ.8.00 | విదియ

ఆదివారం, సూర్యోదయం: 6-45, సూర్యాస్తమయం: 6-15. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర ఋతువు మాఘ మాసం శుక్ల పక్షం తిథి: విదియ రాత్రి 9-09 వరకు. నక్షత్రం: శతభిషం సాయంత్రం 5-39 వరకు. వర్జ్యం: రాత్రి 11-20 నుంచి రాత్రి 12-46 వరకు. రాహుకాలం: సాయంత్రం 4-48 నుంచి సాయంత్రం 6-14 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 4-43 నుంచి సాయంత్రం 5-28 వరకు. అమృతకాలం: ఉదయం 11-19 నుంచి పగలు 12-43 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


## రూ.2,75,891 కోట్లతో 'ఓట్ ఆన్ అకౌంట్'

# గ్యారెంటీ లేని బడ్జెట్

**పాత పథకాలకు కేటాయింపులు రద్దు.. సొంత డిక్లరేషన్లూ బుట్టదాఖలు**

**ఆరు గ్యారెంటీలకు 1.75 లక్షల కోట్లు అవసరం.. ఇచ్చింది 53 వేల కోట్లే!**



బడ్జెట్ ప్రతులను ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు అందజేస్తున్న సీఎం రేవంత్. చిత్రంలో మంత్రి శ్రీధర్‌బాబు, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

తెలంగాణ బడ్జెట్ 2,75,891

రెవెన్యూ వ్యయం 2,01,178

మూలధన వ్యయం 29,669

ద్రవ్యలోటు 32,557

రెవెన్యూ మిగులు 5,944

రూ.కోట్లలో..

*పదేండ్లలో ప్రపంచాన్ని అబ్బురపర్చిన తెలంగాణ పథకాలు.. కాంగ్రెస్ బడ్జెట్‌లో నివ్వెరపోయాయి. శనివారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 'ఓట్‌ఆన్ అకౌంట్' బడ్జెట్.. గ్యారెంటీల అమలుపై ప్రభుత్వ చిత్తశుద్ధిని తేటతెల్లంచేసింది. డిక్లరేషన్లూ డీలా పడ్డాయి. పాత, ప్రఖ్యాత పథకాలకు కేటాయింపులు రద్దు చేయడం, అద్భుతాలంటూ ఊదరగొట్టిన ఆరు గ్యారెంటీలకు అత్తెసరు నిధులు కేటాయించడం గమనార్హం. సాగు ప్రధానమైన తెలంగాణలో వ్యవసాయ కేటాయింపులు బలహీనంగా ఉన్నాయి. మొత్తం 83వేల కోట్లు అవసరం కాగా, ప్రభుత్వం 19వేల కోట్లకే సరిపెట్టింది.*

- తెలంగాణకు ఖ్యాతి తెచ్చిన సంక్షేమ పథకాలకు బడ్జెట్‌లో నిధులు విదిల్చని కాంగ్రెస్ ప్రభుత్వం
- తాను ప్రకటించిన ఐదు డిక్లరేషన్లకూ ఎగనామం
- అమలు చేస్తామనుడే తప్ప పైసా ఇవ్వని సర్కార్
- గ్యారెంటీలకు మూడోవంతే నిధుల కేటాయింపు
- అంబేద్కర్ అభయహస్తం ఊసేలేని తొలి పద్దు
- పత్తాలేని నిరుద్యోగభృతి.. ఆటోడ్రైవర్లకు ఊరటేది?
- అంచనాలు, కేటాయింపులకు మధ్య భారీ తేడా
- విద్యకు 15% ఇస్తామని మ్యానిఫెస్టోలో హామీ.. తీరా తొలి బడ్జెట్‌లో 7.75శాతమే కేటాయింపు

హైదరాబాద్, ఫిబ్రవరి 10 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ప్రజలకు ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామంటూ ఎన్నికల వేళ, ఆ తర్వాత ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పదే పదే ప్రస్తావించిన సంగతి తెలిసిందే. అయితే, ఆచరణలోకి వచ్చేసరికి ప్రభుత్వం మాట నిలుపుకోలేకపోయింది. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ సందర్భంగా ఆరు గ్యారెంటీల అమలుకు రూ.53 వేల కోట్లు మాత్రమే కేటాయించింది. ప్రభుత్వం ఇచ్చిన హామీలకు, వేసిన అంచనాలకు, కేటాయింపులకు మధ్య భారీ వ్యత్యాసం ఉన్నట్టు నిపుణులు పేర్కొంటున్నారు. వాస్తవానికి రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అని చెప్తున్నా.. అందులోని అంశాలు కలిపితే మొత్తం దాదాపు 16 హామీలు ఇచ్చింది. ఇందులో రెండు అంశాలు మినహా మిగతా 14 ఆర్థికంగా ముడిపడి ఉన్నవే. వీటిని అమలు చేయాలంటే ఏటా సుమారు రూ.1.70 లక్షల కోట్ల మేర అవసరం అవుతాయని గతంలో ఆర్థిక శాఖ అధికారులు అంచనా వేశారు. కానీ ప్రభుత్వం మాత్రం రూ.53 వేల కోట్లు మాత్రమే > 5వ పేజీలో



# ఎన్డీయేలోకి మరిన్ని పార్టీలు

- **పార్టీల పొత్తులపై త్వరలోనే నిర్ణయాలు ఉంటాయి**
- **ఫ్యామిలీ ప్లానింగ్ కుటుంబానికే, రాజకీయానికి కాదు**
- **రాజకీయ కూటమి ఎంత పెద్దదైతే అంత మంచిది**
- **నమ్మి వచ్చే వారితో జట్టు కట్టడానికి మేమెప్పుడూ రెడీ**
- **పొత్తు ధర్మం మేరకే చిన్నపార్టీలకూ సీఎం పదవిచ్చాం**
- **టైమ్స్ గ్లోబల్ సమ్మిట్‌లో కేంద్రహోంమంత్రి అమిత్ షా**
- **మూడోసారి కూడా ఎన్డీయేదే అధికారమని ధీమా**
- **లోక్‌సభ ఎన్నికలకు ముందే సీఏఏ తెస్తామని వెల్లడి**

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, ఫిబ్రవరి 10 (నమస్తే తెలంగాణ): ఎన్డీయేలోకి కొత్త మిత్రులు వస్తున్నారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. పొత్తులపై త్వరలోనే నిర్ణయాలు వెలువడుతాయన్నారు. త్వరలో జరుగనున్న లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో పొత్తులకు సంబంధించి ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ఫ్యామిలీ ప్లానింగ్ కుటుంబపరంగానే బాగుంటుందని, రాజకీయపరంగా కాదని షా పేర్కొన్నారు. రాజకీయ కూటమి ఎంత పెద్దగా ఉంటే అంత మంచిదన్న షా.. రాష్ట్రాలలోని పరిస్థితులను బట్టి ఎన్డీయే కూటమి నుంచి కొందరు బయటకు వెళ్లి ఉండవచ్చని అభిప్రాయపడ్డారు. ఈ మేరకు శనివారం ఢిల్లీలో నిర్వహించిన టైమ్స్‌గ్రూప్ ఈటీ నౌ గ్లోబల్ బిజినెస్ సమ్మిట్ 2024లో ఆయన మాట్లాడారు.

**నమ్మి వచ్చిన పార్టీలతో జట్టు కడతాం**

రాష్ట్రీయ లోక్‌దళ్ (ఆర్‌ఎల్డీ), శిరోమణి అకాలీదళ్ (ఎస్ఏడీ) వంటి ప్రాంతీయ పార్టీలు ఎన్డీయేలో చేరతాయా? అని పొత్తుల గురించి అడిగిన ప్రశ్నకు అమిత్ షా సమాధానమిస్తూ.. త్వరలో ఎన్డీఏలోకి కొత్త > 11వ పేజీలో



# రైతు నోట్లో మట్టి

## రుణమాఫీ, రైతుబంధుకు కాంగ్రెస్ మొండిచెయ్యి

## మొత్తం 83 వేల కోట్లకు ఇచ్చింది 19వేల కోట్లే

- **వ్యవసాయానికి కేటాయింపులు అత్తెసరే.. ఒక్కరైతు భరోసాకే 22వేల కోట్లు కావాలి**
- **తొలి పద్దులోనే అన్నివర్గాలకు అన్యాయం.. నిరుద్యోగులు, ఉద్యోగుల ఆశలపై నీళ్లు**
- **భట్టి 24 గంటల కరెంట్ ఓ మిలీనియం జోక్.. 15 గంటలూ ఇస్తలేరు, చాలెంజ్!**
- **2,500 'మహాలక్ష్మి' సాయం ఏమైంది?.. పింఛన్లపై అడిగితే సీఎం నోరుమెదపరేం?**
- **గృహజ్యోతి అమలుకు రూ.8వేల కోట్లు అవసరం.. ఇచ్చింది రూ.2,400 కోట్లే** > 4
- **మామీద పడ్డి, మీరెలా 59వేల కోట్లు అప్పు తెస్తారు?.. బడ్జెట్‌పై హరీశ్‌రావు ఆగ్రహం**

# 13 నుంచి ప్రజా ఉద్యమం



> 2

- **కాంగ్రెస్ చేతకానితనంవల్లే కేఆర్ఎంబీకి ప్రాజెక్టులు**
- **తెలంగాణ ప్రయోజనాలను తాకట్టుపెట్టిన రేవంత్**
- **జలహక్కులు కాపాడేందుకు పెద్దఎత్తున తరలిరండి**
- **'చలో నల్లగొండ' సభను విజయవంతం చేయండి**
- **కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్‌కు అవగాహన లేదు**
- **రాజకీయ దురుద్దేశంతోనే బురద చల్లుతున్నారు**
- **మేడిపండులా రాష్ట్ర బడ్జెట్.. హామీలన్నీ గాలికి..**
- **ఆరు గ్యారెంటీలకు రూ.1.25 లక్షల కోట్లు కావాలి**
- **బడ్జెట్‌లో ప్రభుత్వం ఇచ్చింది రూ.53 వేల కోట్లే**
- **బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

# మార్చి 4లోగా ప్రతిపాదనలివ్వండి

- ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సంఘాలను కోరిన పీఆర్సీ కమిటీ
- వేతన సవరణపై నిరుడు కమిటీని నియమించిన కేసీఆర్ ప్రభుత్వం
- రిటైర్డ్ ఐఏఎస్ శివశంకర్ నేతృత్వంలో పీఆర్సీపై అధ్యయనం

> 8



## ఈపీఎఫ్ వడ్డీ రేటు 8.25 శాతం

- ఉద్యోగుల భవిష్యనిధిపై మూడేండ్ల గరిష్ఠానికి వడ్డీ రేటు > 14
- ట్రస్టీల బోర్డు భేటీలో నిర్ణయం

## ఫాస్టాగ్‌కు ఇక గుడ్‌బై! > 11

అతిత్వరలో అమల్లోకి జీపీఎస్ ఆధారిత టోల్

## ఎడ్‌సెట్ నోటిఫికేషన్ మార్చి 4న

- **6 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు**
- **మే 23న రెండు సెషన్లలో పరీక్ష** > 8



## ఆగిన మరో ఆటోడ్రైవర్ గుండె > 12

- ఉపాధి కోల్పోయి మనోవేదన
- కరీంనగర్ జిల్లా చామనపల్లిలో గుండెపోటుతో భూమయ్య మృతి


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| ₹ 72 | 122 | 209 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 144 | 238 |

Conditions Apply.

Issued in the interest of consumers

NISSAN MAGNITE VIBRANT

NISSAN వారి ఫిబ్రవరి బొనాంజా సేల్

ఇప్పుడే బుక్ చేసుకోండి -వెంటనే డెలివరీ పొందండి.



Offer upto 1,07,000* on MY'23

LIMITED STOCK AVAILABLE

రూ.87,000* వరకు ఆకర్షణీయమైన ఆఫర్లు మరియు

Rs.40,000* Exchange Bonus

ఫిబ్రవరి నెలను పురస్కరించుకుని నిస్సాన్ భారీ ఆఫర్లను లాంచ్ చేసింది. భారత ఆటో మార్కెట్‌లో అత్యంత చౌకైన, అత్యంత ఫీచర్లు కలిగిన నిస్సాన్ మాగ్నైట్‌ను రూ. **5.99*** లక్షల ప్రారంభ ధరతో **6.99*%** అతి తక్కువ వడ్డీ రేటుతో డ్రైవ్ చేయండి. చాలా తక్కువ డౌన్ పేమెంట్ మరియు ఆన్‌రోడ్ రేట్లలో ఫైనాన్స్ సౌకర్యం అందుబాటులో ఉంది. బేస్ మోడల్‌లో 20 KMPL* అధిక మైలేజి, 2 ఎయిర్‌బ్యాగ్, ABS, హిల్ హోల్డ్ బ్రేక్ సిస్టమ్, 205 MM గ్రౌండ్ క్లియరెన్స్, 336 లీటర్ బూట్ స్పేస్, టైర్ ప్రెజర్ మానిటర్, VDC మరియు ఇతర వేరియంట్‌లు, 8" టచ్ స్క్రీన్, 16" అల్లోయ్ వీల్స్, DRL లైట్స్, OVRMS, క్రూజ్ కంట్రోల్, రియర్ ఏ/సి, బయో ప్రొజెక్టర్ హెడ్ లాంప్స్, స్టీరింగ్ మౌంటెడ్ ఆడియో కంట్రోల్ 360 డిగ్రీ కెమెరా, ట్రాక్షన్ కంట్రోల్, హిల్ అసిస్టెంట్, రివర్స్ సెన్సార్, రెర్ వైపర్, టైర్ ప్రెషర్ మానిటర్, షార్ప్ పిన్ ANTENNA, స్పోర్ట్ ఫ్రంట్ గ్రిల్, ఫ్రంట్ బంపర్ క్లాడింగ్, పవర్ విండోస్, పవర్ స్టీరింగ్ వంటి అధునాతన సాంకేతిక లక్షణాలు కూడా ఉన్నాయి. ప్రభుత్వ మరియు కార్పొరేట్ ఉద్యోగుల కోసం * ఆన్‌రోడ్ ధరల వద్ద ఫైనాన్స్.

*T&C Apply

LAKSHMI NISSAN
Narayanaguda +91 97311 58035
Nagole +91 97311 58602

VIBRANT NISSAN
M.G.Road +91 97311 63074
Erragadda +91 9731162644
Gachibowli +91 9731162725

LIC
లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా
LIFE INSURANCE CORPORATION OF INDIA
ప్రతి క్షణం మీకు తోడుగా

ఎల్ఐసి వారి జీవన్ ధార II

UIN: 512N364V01 Plan No. 872

యవ్వనంలో ఉన్నప్పుడే రిటైర్ అవ్వండి
నిశ్చింతగా రిటైర్ అవ్వండి



మీ కోసం మరియు మీకు ఇష్టమైన వారి కోసం జీవితాంతం గ్యారంటీడ్ ఆదాయం పొందండి.

**యాన్యుటీ ప్లాన్ మీ అవసరాలకు అనుగుణంగా విస్తృత శ్రేణి ఆప్షన్లతో**

- ప్రారంభంనుండే గ్యారంటీ యాన్యుటి
- ఎక్కువ వయసులోను అధిక యాన్యుటి ధర
- డిఫెర్‌మెంట్ ( స్తబ్ద) వ్యవధిలోను లైఫ్ కవర్
- సాధారణ మరియు సింగిల్ ప్రీమియం చెల్లింపు కోసం ఆప్షన్
- ఇదివరకే ఉన్న ఎల్ఐసి పాలసీదారులకు మెరుగైన ప్రయోజనాలు

ప్లాన్ అమ్మకానికి ఆన్‌లైన్ సౌలభ్యం కూడా ఉంది

నాన్-లింక్డ్, నాన్-పార్టిసిపేటింగ్, వ్యక్తిగత, పొదుపులు, డెఫెర్డ్ ఎన్యుటీ ప్లాన్

LIC/R1/2023-24/19/TEL

డౌన్‌లోడ్ చేసుకోండి ఎల్ఐసి మొబైల్ యాప్ LIC digital | సందర్శించండి: licindia.in | కాల్ సెంటర్ సర్వీసు (022) 6827 6827

వివరాల కొరకు, మీ ఏజెంట్‌ని/సమీపంలో ఉన్న ఎల్ఐసి బ్రాంచిని సంప్రదించండి లేదా 56767474కి మీ నగరం పేరు ఎస్ఎంఎస్ చేయండి

మమ్మల్ని ఫాలో అవ్వండి: LIC India Forever | IRDAI Regn No.: 512

మా వాట్సాప్ నం. 8976862090 'Hi' చెప్పండి

నకిలీ ఫోన్ కాల్స్ మరియు కాల్పనిక/కపట ప్రతిపాదనలకు లొంగకుండా జాగ్రత్తపడండి. ఐఆర్‌డిఎఐ బీమా పాలసీలు విక్రయించడం, బోనస్ ప్రకటించడం లేదా ప్రీమియంలు పెట్టుబడి పెట్టడం లాంటి పనులు చేయదు. ఇలాంటి ఫోన్‌కాల్స్‌ని అందుకునే ప్రజలను పోలీసులకు ఫిర్యాదు చేయవలసిందిగా కోరడమైనది. నష్టాంశాలు, నియమ నిబంధనలపై మరిన్ని వివరాల కొరకు, దయచేసి పాలసీని విక్రయించడానికి ముందు అమ్మకాల బ్రోచర్‌ని జాగ్రత్తగా చదవండి.